క్లుప్తంగా

ఉత్సవమూర్తులకు సంప్రోక్షణ



పూజల్లో పాల్గొన్న భక్తులు

భానుపురి (సూర్యాపేట) : శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని బాలాజీనగర్‌లో గల వీరభద్రస్వామి దేవాలయంలో బుధవారం ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు సంప్రోక్షణ గావించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరామనవమి ఉత్సవాలను పాత నోబుల్‌స్కూల్ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరు కానున్నట్లు కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల్, దిలీప్‌రెడ్డి, ఎలిమినేటి అభినయ్ తెలిపారు.

శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న నాయకులు

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని వల్లభాపురం ఆవాసం జగన్‌నాయక్‌తండాలో శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి వేదపండితులు ఇరువంటి వెంకరమణశాస్త్రీ, మంత్రమూర్తి లక్ష్మణవర్మ మంత్రోచ్చరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, నాయకుల గుర్రం సత్యనారాయణరెడ్డి, బాబునాయక్, గోవిందరెడ్డి, పల్లేటి నాగయ్య, లక్ష్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ నాగభూషణం

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సైబర్ మోసాలు, ఆన్‌లైన్‌లో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎక్కువగా సెల్‌ఫోన్‌లో ఇంటర్నెట్‌తో గడపటంతోనే అనేక సమస్యలు వస్తాయన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రాజశేఖర్, హెచ్‌ఎం గోలి పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం



మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేకపోయిందన్నారు. ఏప్రిల్ 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతానికికై మార్చి 31నుంచి ఏప్రిల్ 1వరకు జిల్లా వ్యాప్తంగా జరిగే ప్రచార జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొప్పుల రజిత, కందాల శంకర్‌రెడ్డి, గ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీను మృతికి సంతాపం



శ్రీను అంతిమయాత్రలో పాల్గొన్న సోమన్న

నాగారం : మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి శ్రీను మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న బుధవారం మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు చింతకుంట్ల పరమేష్, చంద్రశేఖర్, భాను, దయప్రేమ్ ఉన్నారు.

అసంపూర్తిగా ఆరోగ్య ఉపకేంద్రాలు

- సరిపడా నిధులు అందక నిలిచిన పనులు
- మంజూరు చేసి పూర్తి చేయాలని గ్రామాల ప్రజల వేడుకోలు



కొమ్మాలలో నిర్మాణంలో ఉన్న భవనం



తిమ్మాపురంలో..

అర్వపల్లి : ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మండలంలోని కొమ్మాల, తిమ్మాపురం గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాల (హెల్త్ సబ్‌సెంటర్) ఏర్పాటుకు నిధులు మంజూరు చేసింది. ఆ నిధులు సరిపడా మంజూరుకాకపోవడంతో భవనాల నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో 5ఉపకేంద్రాలు ఉండగా కాసర్లపహాడ్‌లో ఇటీవల సొంత భవన నిర్మాణాన్ని చేపట్టారు. అలాగే కోడూరులో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా రూ.13లక్షలు మంజూరు కాగా ఏడాది కిందట పనులు ప్రారంభించారు. అయితే ఇక్కడ నిధుల సమస్య లేకపోయినప్పటికీ నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతుంది. ఇక తిమ్మాపురం, కొమ్మాల గ్రామాల్లో భవన నిర్మాణాల పనిపూర్తి చేయడానికి నిధులు చాలకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయాయి. జాజిరెడ్డిగూడెంలో ఆరోగ్య ఉపకేంద్ర భవనం పూర్తిగా శిథిలమైంది. ఇక్కడ నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు కావాల్సి ఉంది.

డీఎంఎఫ్ నిధులతో పనులు..

కొమ్మాలలో జిల్లా మినరల్ ఫండ్ నిధులు రూ.7లక్షలతో ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణాన్ని చేపట్టారు. ప్రస్తుతం ఉన్న నిధులతో పనులు చేశారు. నిధులు సరిపోకపోవడంతో ఇంకా సగం వరకు పనులు చేపట్టాల్సి ఉంది. తిమ్మాపురంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ కూడా నిధులు చాలక పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ రెండు గ్రామాల్లోని భవనాల పూర్తికి అదనపు నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ నిధులు మంజూరైతేనే ఈ రెండు భవనాల పనులు పూర్తి కానున్నాయి. వెంటనే నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు, వైద్యసిబ్బంది కోరుతున్నారు

పనులు పూర్తి చేయాలి



కోడూరు గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ.13లక్షలతో భవన నిర్మాణం మొదలైంది. అయితే కొద్ది నెలలుగా పనులు నిలిచిపోయాయి. ఈ భవన నిర్మాణానికి సరిపోను నిధులు ఉన్నందున వెంటనే పనులు చేయించాలి.

– గుయ్యని బాబు, సర్పంచ్, కోడూరు

అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు పంపాం



కొమ్మాల, తిమ్మాపురం గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలకు ప్రస్తుతం ఉన్న వరకు నిధులతో పనులు చేపట్టాం. వీటి పనులు పూర్తి చేయడానికి మరికొన్ని నిధులు అవసరం ఉంది. వాటికోసం ప్రతిపాదన పంపాం. అదనపు నిధులు మంజూరు కాగానే పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తాం.

– అశోక్, పీఆర్ ఏఈఈ

ఇందిరమ్మ రాజ్యం రావడం తథ్యం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావడం తథ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దూపహాడ్, లింగాల గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం, పేదలకు రేషన్‌కార్డులు, పెన్షన్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతాయని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్‌ఎస్ నాయకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. అనంతరం లింగాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ జూకూరి మలయావతిఅంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాచేపల్లి భరత్‌తో పాటు మరికొంత మంది బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, బెల్లంకొండ శ్రీరాములు, కుందూరు వెంకట్‌రెడ్డి, యాట ఉపేందర్, సురేందర్‌రెడ్డి, మట్టయ్య, స్వామినాయుడు, గోపాల్‌రెడ్డి, నామా ప్రవీణ్, దేవేందర్, ఫరూక్, సంజయ్, శ్రీరామ్, ధర్మానాయక్, సందీప్, మురళయ్య, కిరణ్, ఉపేందర్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, వెంకన్న, నర్సిరెడ్డి, కృష్ణయ్య, మల్లారెడ్డి, వెంంకటరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి

అర్వపల్లి : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగే జనచైతన్య యాత్ర ముగింపు సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు శిగ వెంకన్న, ఎల్లెంల అవిలయ్య, వజ్జె సైదయ్య, వినయ్‌యాదవ్, సంపత్ వెంకన్న, సుధాకర్, వెంకన్న, రాములు, సైదులు, భద్రయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనను కోరుకుంటున్న దేశప్రజలు

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



మద్దిరాల : సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్, పక్కన జెడ్పీ చైర్‌పర్సన్

మద్దిరాల : కేసీఆర్ సంక్షేమ పాలనను దేశ ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో జెడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక యుగేంధర్‌రావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఎక్కడో 400కిలోమీటర్ల దూరంలో ఉన్న కాళేశ్వరం నుంచి గోదావరి జలాలను మన నియోజకవర్గానికి తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో రూ.400లు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను ఏకంగా రూ.1200కు చేసిందన్నారు. కేసీఆర్ చేసే సంక్షేమ పాలను జీర్ణించుకోలేక కేంద్రం ఎమ్మెల్సీ కవితపై ఈడీలను, సీబీడీలను మోరాయిస్తున్నారని అన్నారు. మండలంలో అతిత్వరలో 100దళిత బంధు యూనిట్లను, 300మందికి నూతన ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షలు అందజేస్తామని తెలిపారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావు మాట్లాడారు. ఆడపడచులకు అండగా సీఎం కేసీఆర్ ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, వచ్చే ఎన్నికల్లో 30వేల మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్రవెంకన్న, జెడ్పీటీసీ కన్న సురాంభవీరన్నగౌడ్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సూరినేని నర్సింహారావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కోడి శ్రీనివాస్, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు మల్లు కపోత్తం రెడ్డి, ఉప్పలయ్య, మధుసూదన్, కళింగారెడ్డి, వెంకన్న, లింగారెడ్డి, వెంకన్న, సత్యం, వెంకన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధిపై అవగాహన కల్పించాలి

చివ్వెంల(సూర్యాపేట) : గ్రామాల్లో ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని బీమ్లాతండా, ఎంజీనగర్ తండా, గాయంవారిగూడెం, ఐలాపురం, ఉండ్రుగొండ, వల్లభాపురం గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి



నాగారం : ఈటూరులో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేస్తున్న జ్ఞానసుందర్



నూతనకల్ : మిర్యాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న అక్షర ఫౌండేషన్ సభ్యులు



పెన్‌పహాడ్ : విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

పెన్‌పహాడ్ : విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతారం జెడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి దామెర్ల శివ పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, ఇతర పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కట్ల నాగార్జున, మామిడి పరందాములు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రఫీ, రాజేశ్వరి, కవిత, గ్రామ యువకులు దామెర్ల రమేష్, పుట్ట సతీష్‌గౌడ్, సాయిరి జగదీష్, నరేష్, రమేష్, అంబేడ్కర్ పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి, ఈటూరు, వర్ధమానుకోట, కేజీబీవీ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు బుధవారం కాంగ్రెస్ నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, వెంకన్న, దశరథ, యాకస్వామి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో..

విద్యార్థులు పరీక్ష సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలని భగత్‌సింగ్ యువజన సంఘం అధ్యక్షుడు బయ్యం వికాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.కృష్ణయ్య, ఉపాధ్యాయులు శ్రీను, నాగరాజు, రామచంద్రయ్య, అవివేలు, సుగుణ, భయ్యం లింగయ్య, సంఘం సభ్యులు గంగరాజు, సాయికిరణ్, మహేష్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

నూతనకల్ : విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో రాణించాలని పాఠశాల హెచ్‌ఎం దామెర శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వంగపల్లి రమేష్, తంగెళ్ల చంద్రశేఖర్‌రాజు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.10వేలు విలువ చేసే పరీక్షా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతనకల్ : దాతల సహకారాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అన్నారు. బుధవారం మండలంలోని లింగంపల్లి, మిర్యాల, కేజీబీవీ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుధాకర్ ఇరిగేషన్ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఉచిత పరీక్షా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు ఉప్పు నాగయ్య, కార్యదర్శి బత్తుల ఉపేందర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భిక్షం

పెన్‌పహాడ్ : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేంధర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం, అన్నారం బ్రిడ్జి, నారాయణగూడెం గ్రామాల్లో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను నెరవేర్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. వచ్చే నెలలో మండల స్థాయిలో నిర్వహించే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌లు కోటమ్మ, మీసాల రమణ, మండలి మల్లయ్య, బీఆర్‌ఎస్ నాయకులు మామిడి అంజయ్య, నాగార్జున, వెంకన్న, మురళీ, నాగయ్య, లచ్చయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంకా పూర్తికాని అభివృద్ధి పనులు వెంటనే పూర్తిచేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో కనీసం 150మంది ఉపాధి కూలీలు పని చేయాలన్నారు. వేసవికాలం దృష్ట్యా ఉదయం 8గంటల నుంచి 3గంటల వరకు పని చేయాలన్నారు. అదే విధంగా అన్ని గ్రామపంచాయతీల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను త్వరగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఓ వెంకన్న, ఎంపీఓ పరంకుశరావు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మలిదశ స్వాతంత్య్ర పోరాటానికి సిద్ధం కావాలి



దీక్షలో కూర్చున్న కాంగ్రెస్ నాయకులు

భానుపురి (సూర్యాపేట) : బీజేపీ బానిస సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు మలిదశ స్వతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పీసీసీ అధికార ప్రతినిధి చెట్ల రాజేశ్వరరావు అన్నారు. బుధవారం రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిండిగా విజయ్‌కుమార్, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు వల్దాసు శీను ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడారు. మోదీ, అదానీల భాగస్వామ్యాన్ని రాహుల్‌గాంధీ ఎత్తిచూపడంతో జీర్ణించుకోలేని మోదీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై కక్ష కట్టి అనర్హత వేటు వేసిందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బైరు శైలేందర్‌గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్, చివ్వెంల మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్, సేవాదళ్ జిల్లా చీఫ్ ఆలేటి మాణిక్యం, డీసీసీ ప్రధాన కార్యదర్శి పోలగాని బాలుగౌడ్, అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, కార్యదర్శి నాగుల వాసు, వెంకటేశం, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, సమీర్, మల్లేష్, నరేష్, రాంరెడ్డి పాల్గొన్నారు.

పంట నష్టపరిహారాన్ని అంచనా వేయాలి

తుంగతుర్తి : మండలంలో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించి, పంట నష్టపరిహారాన్ని అంచనా వేయాలని జీకేఎస్ఎస్ జిల్లా నాయకుడు నన్నెబోయిన సుధాకర్ కోరారు. బుధవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో రైతులు మల్లయ్య, లింగయ్య, సోమయ్య, రామయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

వరిపంట పరిశీలన

మద్దిరాల : వరి పంటలకు ఇటీవల ఎక్కువగా మెడ విరుపు తెగులు సోకుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ముకుదాపురం, గోరెంట్ల గ్రామాల్లోని పలువురు రైతుల వరి పొలాలను ఆయన పరిశీలించి తెగులు నివారణకు పికాసిస్ట్రోబిన్ 6.78శాతం, ట్రైసైక్లోజోల్ 20.33శాతం, లేదా గ్లాబియోసీనా 400మిల్లి లీటర్లను ఎకరానికి చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓ శ్వేత, రాకేష్, రైతులు ఉన్నారు.

ప్రతిరోజు తప్పక చిరుధాన్యాలు తీసుకోవాలి



ఆత్మకూర్ (ఎస్) : సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ శ్రీవాణి

ఆత్మకూర్-ఎస్ : కిశోర బాలికలు, గర్భిణులు ప్రతిరోజు తప్పనిసరిగా చిరుధాన్యాలు ఆహారంలో తీసుకోవాలని సీడీపీఓ శ్రీవాణి అన్నారు. పోషణ్ పక్వాడ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిరుధాన్యాలలో అన్ని రకాల పోషకాలు ఉంటాయని, కిశోర బాలికలు, గర్భిణులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాలలోని విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అనిల్‌కుమార్, మండల విద్యాధికారి పి.ధారాసింగ్, కస్తూరిబా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సరస్వతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు స్వప్న, సునంద, ఎంపీఎఫ్ ఇన్‌చార్జ్ వత్సవాయి లలిత, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

అర్వపల్లి : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని కాసర్లపహాడ్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం టి.సోమయ్య అన్నారు. బుధవారం మండలంలోని కాసర్లపహాడ్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు, పౌష్టికాహారాన్ని ప్రదర్శించి బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు నాగరాణి, గౌతమి, అంగన్‌వాడీ టీచర్ లింగంపల్లి రేణుక, ఆశకార్యకర్తలు ఎం.సుజాత, అన్నపూర్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

అర్వపల్లి : చైత్రశుద్ధ నవమి రోజున శ్రీరాముడి జన్మదినం సందర్భంగా హిందువులు శ్రీరామనవమి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. అందులో భాగంగానే గురువారం శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాలు జరుపుకునేందుకు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆలయాలు ముస్తాబయ్యాయి. రాష్ట్రంలోని తొలి సూర్య క్షేత్రమైన తిమ్మాపురంలోని సూర్యక్షేత్రం ఆవరణలో గుట్టల వెంట ఉన్న శ్రీరామకోటి స్థూపం, కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. తిమ్మాపురంలోని రామాలయంలో వైస్‌ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్ కల్యాణం జరిపించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవాలయాల్లో సీతారాముల కల్యాణం చేయనున్నారు.

తుంగతుర్తి : శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని బుధవారం విద్యుత్ కాంతులతో అలంకరించారు. అలాగే మండలంలోని వెంపటి, వెలుగుపల్లి గ్రామాల్లోని రామాలయాలను ముస్తాబుచేశారు.

సంక్షిప్త సమాచారం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఫిజియోథెరఫి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రంగౌడ్, కార్యదర్శి ఐతె శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయాలి

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 16న నిర్వహించే సీపీఎస్ ర్యాలీలో జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓకు సంఘం 2023 డైరీని అందజేశారు.

గ్రామపంచాయతీ భవనానికి స్థలం విరాళం

అర్వపల్లి : మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మూడున్నర గుంటల స్థలాన్ని గ్రామానికి చెందిన షేక్ మన్సూర్‌అలీ సతీమణి మహ్మదబేగం విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు స్థల పత్రాన్ని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్‌కు బుధవారం ఆమె అందజేశారు. అనంతరం దాత మహ్మదబేగంను ఎంపీపీ సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు గుండె ఈశ్వర్, జి.యాదగిరి, తొట్ల గంగమ్మ, శ్రీను,సైదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

అర్వపల్లి : తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కంటి వెలుగు కార్యక్రమంపై బుధవారం మండలంలోని కాసర్లపహాడ్‌లో తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు ఆట-పాట, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, అర్వపల్లి దేవస్థాన మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య, దేవస్థాన డైరెక్టర్ మెండె సురేష్, ఉయ్యాల రాము, లొడంగి లింగరాజు, మధు, కళాకారులు నాగరాజు, ఉదయ్, శ్రీకాంత్, రాములు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

నాగారం : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈఓ బి.బాలునాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్‌లో నిర్వహించిన పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రమేష్, ఉపాధ్యాయులు రమేష్, యాకమల్లు, కార్తీక్, మానసవీణ, రాజేందర్, కరుణాకర్, రోజా, సెరీనా, నాగరాజు, మహేష్, జగన్, విద్యార్థులు పాల్గొన్నారు.

డి.కొత్తపల్లి, ఫణిగిరిలో..

మండల పరిధిలోని డి.కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్, ఫణిగిరిలోని మేరీమదర్ స్కూల్‌లో బుధవారం పదోతరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో డి.కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం బి.కృష్ణయ్య, ఉపాధ్యాయులు శ్రీను, నాగరాజు, రామచంద్రయ్య, అవివేలు, సుగుణ, లింగయ్య, ఫణిగిరి మేరీమదర్ స్కూల్ సిస్టర్ రోజ్‌మేరీ, అసిస్టెంట్ హెచ్‌ఎం ఫ్రాన్సీనా, ఉపాధ్యాయులు సతీష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

మద్దిరాల : మండలంలోని పోలుమల్ల జెడ్పీ పాఠశాలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం వెంకటయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి.పూర్ణచారి, సీహెచ్ వెంకన్న, కె.శ్రీలత, కోనవెంకటేశ్వర్లు, అంజలి, సైదులు, ప్రవీణ్‌కుమార్, రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే 'కంటి వెలుగు'



కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

నూతనకల్ : రాష్ట్రంలో అంధత్వ నివారణను నిర్మూలించడం కోసమే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని డీఎంహెచ్‌ఓ కోటాచలం అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెదనెమిలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి వైద్య సేవలు అందించడమే కంటి వెలుగు ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కంటి వెలుగు శిబిరాలు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, సర్పంచ్ మరాటి రామస్వామి, మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

భానుపురి (సూర్యాపేట) : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఈనెల 31న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్ర వీరస్వామి, కనుకుంట్ల వెంకన్న, శ్రీరాములు, వెంకటయ్య, రవి, కనకయ్య, మల్లేష్, వెంకన్న, వినయ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.